

# శోభనలా కళ్లతో అభినయించా

'ఇందులో నా పాత్రపేరు బుజ్జి. డబ్బున్న కుటుంబానికి చెందిన పల్లెటూరి అమ్మాయిని. ఇది 90ల్లో జరిగే కథ కావడంతో అప్పటి అమ్మాయిల్లో ఉండే అందం, సౌమ్యగుణంతోపాటు మానసిక ధృఢత్వం నా పాత్రలో ఉంటుంది. ఒక అమ్మాయిలో వుండే భావోద్వేగాలన్నీ నా పాత్రలో ఉంటాయి.' అని నేహా శెట్టి అన్నారు. విశ్వక్‌సేన్ హీరోగా రూపొందిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాలో నేహా శెట్టి ఓ కథానాయిక. కృష్ణచైతన్య దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూర్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా నేహా విలేకరులతో ముచ్చటించింది. 'రత్న, రత్నమాల, బుజ్జి.. ఈ మూడు పాత్రల చుట్టూ ఈ కథ నడుస్తుంది. ఇదొక జీవితం. ఇందులో యాక్షన్‌తోపాటు రొమాన్స్, కామెడీ, డ్రామా అన్నీ ఉ ంటాయి.' అని చెప్పింది నేహా శెట్టి. ఇంకా మాట్లాడుతూ 'ఇందులో నా చీరకట్టు, జుత్తు, కళ్ల కాటుక.. ఇలా ప్రతి దానిపై డైరెక్టర్ ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. నాటి నాయిక శోభన గారిని రిఫరెన్స్‌గా చూపించారు. అప్పటి నటీమణుల అభినయాన్ని తెలుసుకొని, దానికి తగ్గట్టుగా కళ్లతోనే అభినయించా. ఇప్పటివరకూ మోడ్రన్ పాత్రలే చేసిన నాకు బుజ్జి ఓ ప్రత్యేకమైన పాత్ర.' అని నేహా చెప్పింది. విశ్వక్‌సేన్, అంజలిలతో నటించడం ఓ గొప్ప అనుభూతి అని, వారిద్దరూ తనకు మంచి స్నేహితులైపోయారని ఆమె తెలిపింది.

# చీరకట్టులోనే అసలైన అందం

'భజేవాయువేగం' చిత్రంలో తాను సంప్రదాయ పాత్రలో కనిపిస్తానని, తెలుగులో తన కెరీర్‌కు మంచి బ్రేకనిచ్చే సినిమా అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది ఐశ్వర్యమీనన్. 'స్పై' చిత్రం ద్వారా తెలుగులో అరంగేట్రం చేసిన ఈ అమ్మడు 'భజేవాయువేగం' చిత్రంలో హీరో కార్తికేయ గుమ్మకొండ సరసన నటిస్తున్నది. ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా కథానాయిక ఐశ్వర్యమీనన్ సోమవారం పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'ఈ సినిమాలో నేను బ్యూటీషియన్ ఇందు పాత్రలో కనిపిస్తా. కథాగమనంలో నా పాత్ర కీలకంగా ఉంటుంది. హీరోని ఎంతగానో ఇష్టపడుతూ ప్రతి విషయంలో అతనికి అండగా నిలుస్తుంటాను. సినిమా మొత్తం నేను సంప్రదాయ చీరకట్టులో కనిపిస్తా. నాకు ఈ తరహా క్యారెక్టర్స్ చాలా ఇష్టం. నిజజీవితంలో కూడా సంప్రదాయ వస్త్రాలను ఇష్టపడతాను. చీరకట్టులోనే అసలైన అందం ఉంటుంది' అని చెప్పింది. 'స్పై' సినిమా తర్వాత తెలుగులో చాలా ఆఫర్లొచ్చాయని, సెలెక్టివ్‌గా కథలను ఎంచుకుంటున్నానని, దక్షిణాది భాషల్లో తెలుగుకే తన తొలి ప్రాధాన్యత అని ఆమె పేర్కొంది. 'భజేవాయువేగం'లో రొమాంటిక్ పార్ట్ తక్కువగా ఉ ంటుందని, యాక్షన్ అంశాలు కలబోసిన మాస్ కథాంశమిదని చెప్పింది. 'కమర్షియల్ సినిమాల ద్వారా గుర్తింపుతెచ్చుకోవాలనుకుంటున్నా. తెలుగులో ప్రస్తుతం మూడు సినిమాలు చేస్తున్నా. మరో రెండు చిత్రాలకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. తమిళంలో ఓ లవ్‌స్టోరీలో నటిస్తున్నా' అని ఐశ్వర్యమీనన్ తెలిపింది.



# స్రవంతి పాప.. లెగ్స్ అందాలతో మైండ్ బ్లాక్ లుక్

స్రవంతి చొక్కారపు, బిగ్ బాస్ షోలోకి వెళ్లకముందు ఎవరికీ పెద్దగా తెలియని పేరు, ఆ తర్వాత ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల మధ్య పాపులర్ అయింది. తన వినోదంతో, గేమ్ ప్లే తీరుతో ప్రేక్షకులను ఆకట్టుకుని, ఆమెకు పెద్ద ఫ్యాన్ బేస్ ఏర్పడింది. హౌస్‌లో ఉన్నప్పుడు ఆమె తనకు పెళ్లి అయిందని ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చింది. కానీ, గ్లామర్ మరియు స్ట్రాటజీతో ప్రేక్షకులను ఆకర్షించింది. బిగ్ బాస్ హౌస్ నుండి బయటకు వచ్చిన తరువాత స్రవంతి క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. సోషల్ మీడియాలో ఆమె ఫాలోవర్స్ సంఖ్య విపరీతంగా పెరిగింది. స్రవంతి తన అభిమానులను ఆకట్టుకోవడానికి ఎల్లప్పుడూ కొత్తగా ట్రై చేస్తోంది. పెళ్లి అయినా ఆమె అందం మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. ప్రతీ రోజు తన గ్లామర్ షోతో నెటిజన్లను కట్టిపడేస్తోంది. ట్రెండీ ఔట్ ఫిట్స్ మరియు చీరలతో ఫోటోలు దిగుతూ వాటిని పోస్ట్ చేస్తోంది. తాజా ఫోటోషూట్లలో కూడా ఆమె అదిరిపోయే లుక్స్ తో కనిపిస్తోంది. రీసెంట్ గా పొట్టి నిక్కరులో స్టైలిష్ టాప్ లో అమ్మడు చాలా అందంగా మెరిసిపోయింది. లెగ్స్ అందాలు హైలెట్ అయ్యేలా స్రవంతి దిగిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తన చిరునవ్వుతో ఫిదా చేస్తూ మరింత అందంగా కనిపిస్తోంది. ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు స్రవంతి గ్లామర్ కి ఫిదా అవుతూ లైకులు, కామెంట్లు కురిపిస్తున్నారు. లవ్లీ బ్యూటీ అంటూ ప్రశంసిస్తున్నారు. ఇండస్ట్రీలో యాంకర్‌గా సత్తా చాటుతున్న స్రవంతి, ప్రీ రిలీజ్ ఈవెంట్స్‌లో యాంకర్‌గా చేస్తూ బిజీగా గడుపుతోంది.

అల్లు అర్జున్- సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప మూవీ ఇంటర్వ్యూలో రాయలసీమ యాసలో మాట్లాడుతూ అందరినీ ఆకట్టుకుంది. ఆ ఇంటర్వ్యూ తర్వాత ఆమె సూపర్ క్రేజ్ సంపాదించి, బిగ్ బాస్ హౌస్‌లో అడుగుపెట్టే అవకాశం దక్కించుకుంది. ఇప్పుడు స్రవంతికి సినిమా ఆఫర్లు కూడా వస్తున్నాయని వార్తలు వస్తున్నాయి. ఆమె కెరీర్ ఎలా మలుపు తిరుగుతుందో చూడాలి. యాంకర్‌గా మరియు హీరోయిన్‌గా తానూ పరిశ్రమలో రాణించే అవకాశాలను వినియోగించుకుని, మరింత ఎదుగుదలను సాధిస్తుందని ఆమె అభిమానులు ఆశిస్తున్నారు.



Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana. RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com